# వెన్నెల పారిజాతాలు



ఆమోశి సత్యవతీదేవి

సాహితీ సౌరభం


కృష్ణశాస్త్రి పురస్కారం - 1998
అవార్డు గ్రహీత
శ్రీమతి ఆదూరి సత్యవతీ దేవి
26-10-1998
సంస్కార భారతి
GPR Housing Pvt. Ltd.
27-05-2005

# వెన్నెల పారిజాతాలు

# శ్రీమతి ఆదూరి సత్యవతీదేవి

సాహితీ సౌరభం



సంపుటీకరణ

ఆదూరి వెంకట సీతారామమూర్తి

సహకారం

రాజ్‌కుమార్, భార్గవరామ్

హరివంశీ ప్రచురణలు

50-52-2, సీతమ్మధార, విశాఖపట్నం - 530 013.



# వెన్నెల
# పారిజాతాలు


గీతాలు ........................................................... 5

సంగీత రూపకాలు ........................................... 17

కవితలు ....................................................... 24

కథలు .......................................................... 63

వ్యాసాలు ....................................................... 81

ఇతరములు ................................................. 90

అనువాదాలు ................................................ 92



**Vennela Paarijataalu**

*వెన్నెల పారిజాతాలు*

**శ్రీమతి ఆదూరి సత్యవతీదేవి**

**సాహితీ సౌరభం**

మొదటి ముద్రణ :
**డిశంబర్ 2008**

సంపుటీకరణ :
**ఆదూరి వెంకట సీతారామమూర్తి**
50-52-2, సీతమ్మధార,
విశాఖపట్నం-530 013.
ఫోన్ : 0891-2536741

సహకారం:
**రాజ్‌కుమార్, భార్గవరామ్**

ఫోటో అలంకరణ :
**హేమ శంకర్**

ప్రతులకు :
**విశాలాంధ్ర పబ్లిసింగ్ హౌస్**
బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాద్,
అన్ని బ్రాంచీలు

**దిశ పుస్తక కేంద్రం**
చిక్కడ పల్లి, హైదరాబాద్

**భార్గవ రామ్**
మొబైల్ : 9701498025

ముద్రణ :
**సత్యం ఆఫ్‌సెట్ ఇంప్రింట్స్**
47-7-45, శ్రీకన్య బిల్డింగ్స్
నెహ్రూబజార్ లేన్, ద్వారకానగర్,
విశాఖపట్నం - 530 016.
ఫోన్స్ : 2735878, 6648538

వెల : **తొంభైరూపాయలు**

# ఆంధ్ర లలిత కళాసమితి

## దక్షిణ మధ్యరైల్వే - సికిందరాబాద్

ప్రముఖ కవులు స్వర్గీయ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి సాహితీపురస్కార సందర్భంగా పురస్కార గ్రహీత ప్రముఖ రచయిత్రి శ్రీమతి ఆదూరి సత్యవతీదేవి గారికి సమర్పిస్తున్న అభినందనమాల



ఓ కవయిత్రీ !

ఎందరో సాహితీమూర్తుల, కళాకారుల కావాసమై ప్రసిద్ధిగాంచిన గుంటూరు నగరంలో కోనరామారావు, రత్నమాంబల ముద్దుబిడ్డగా జన్మించి శుక్లపక్ష శశాంకుని వలె దినదినాభివృద్ధి గాంచి కవయిత్రిగా రచయిత్రిగా జగద్విఖ్యాతి గాంచడం అనితర సాధ్యం.

ఓ సాహితీమూర్తి!

కవిత్వాన్ని స్లోగన్‌గా, స్త్రీ స్వేచ్ఛానువాదంగా తలపోస్తున్న దశలో కవిత్వాన్ని కవిత్వంగా రచించే పంథాలో పయనిస్తూ బాల్యంలోనే మీ ఎదలో రూపుదిద్దుకున్న కోయిలగొంతే నాపాట ఆకాశవాణి విశాఖపట్నం ద్వారా ప్రసారం గావటం మీ సాహితీ వికాసానికి శ్రీకారంగా మారటం శుభావహం.

ఓ కవితావిశారదా!

కవనమే స్వర్గంగా భావించిన మీ బాణి, భావాల పొగై, రాగాల వాగై, వెన్నెల వెలుగై గోదావరిలా సాగిపోతుంది. ఆ ఉరవడిలో జోలపాటలు, భక్తిగీతాలు తెలుగు తల్లికి అక్షరసుమాలు. ఇలా ఎన్నో గీతాలు వెల్లివిరిసి వెన్నెల్లో వేణుగానంగా మారాయి. మీ కలంలో కృష్ణశాస్త్రిగారి భావం మృదువుగా ధ్వనించింది. రెక్కముడవని రాగం, జలపాతగీతం లాంటి మీ రచనలు మీకు కీర్తినార్జించడమే కాక అనేక సాహితీ పురస్కారములందుకునేట్టు చేసాయి.



ఓ కథన శిల్పీ!

మీరు రచించిన 180 గీతాలు, 85 కవితలు, 12 కథలలో 65 కవితలు ప్రచురింపబడడమే గాక ఆంగ్ల, హింది భాషలలో మీరచనలు కొన్ని అనువదింపబడడం ఎంతో శ్లాఘనీయం. మీ సాహితీకృషికి మీకులభించిన 1993 STV దీక్షితుల స్మారక సాంస్కృతిక కళాసమితి యలమంచిలి వారి ప్రత్యేక పురస్కారం, 1994 తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు వారి 'ఉత్తమరచయిత్రి' పురస్కారం, మరియు మీ కవితలకు లభించిన ఆదరణ తార్కాణాలు ఎన్నో!

సత్యవతీదేవి గారూ!

కవిత్వమై ప్రవహించి, కాలానుగుణంగా నిజమైన కవితలను హృద్యంగా రచించి సాహిత్యాభిలాషులను రసరమ్య ఝరులలో తేలియాడునట్లు చేసిన మీరు మునుముందు ఎన్నో నవ్య కవితా కుసుమాలను అందించాలని, అందుకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆశిస్తూ... ఆకాంక్షిస్తూ.

రైల్ నిలయం ఆడిటోరియం
తే 26-10-1998.

ఆంధ్రలలితకళాసమితి
దక్షిణ మధ్యరైల్వే, సికిందరాబాదు

# గీతాలు



## కోయిల గొంతే నా పాట

కోయిలగొంతే నా పాట
కొత్త ఆమనే నా వూహ
వెండిమబ్బులే నా కలలు
వెలుగు వెన్నెలలె నాకనులు ॥కోయిల॥

ఏరు నడచినా ఆకు కదలినా
పూలు నవ్వినా పున్నమి విరిసినా
ఆపలేని ఒక తీపి తలపుతో
ఊగిపోవుదునె వూయలనై ॥కోయిల॥

ప్రతి ఒక రాగం నా లోకం
పికముల రవళే నా నాకం
పిలిచే ప్రకృతి నా ప్రాణం
ప్రేమ పిపాసే నా సర్వం ॥కోయిల॥

*✱ 1978 ప్రత్యేక ఉగాదిలలిత సంగీతకార్యక్రమం*
*- ఆకాశవాణి, విశాఖపట్నం కేంద్రం*
*సంగీతం : శ్రీ తిరుపతి రామానుజ సూరి*

## ఒక పాటకు మేఘమైతిని...

ఒక పాటకు మేఘమైతిని
ఒక పాటకు రాగమైతిని
ఒక పదమున కరిగిపోతిని
ఒక విరుపున ఒదిగిపోతిని ॥ఒక॥

భావమేమో వెన్నెలాయె
రాగమేమో వెల్లువాయె
రాగభావములు యేకరీతిని
నాకమే నాలో నిలిపిన ॥ఒక॥

మనసు పూవుల తోటచేసి
మమత మధువులు చిలకరించి
మానసమును ఉయ్యాలలూపిన
మధుర భావ గీతాలే విని... ॥ఒక॥

*✱ ఈ మాసం పాట, ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం*
*సంగీతం : శ్రీ తిరుపతి రామానుజసూరి*



## కాలమా...

కాలమా... కదిలే ఇంద్రజాలమా..
క్షణక్షణమూ మారిపోతూ
చేతినించి జారిపోతూ
తెరవాలిన సత్యాలను
తెలియపరచు తత్వానివే ॥కాలమా॥

అదే అదే నడక
కొసకంటన తిరిగిచూడక
ఎవరనీ ఆగేది లేదు
రవంతైన జాలి లేదు
వెలుగులు పంచే దొరనైనా
పెనుచీకటిలో ముంచెదవే
కలిసివచ్చి ఒకసారి
కనుల పంట చేసెదవే ॥కాలమా॥

చేదగు కన్నీటి తడిని
చేజారిన బ్రతుకు సిరిని
మరుపు మబ్బు పొరను గప్పి
మనసు నింత తేట పరచు
రేపటిపై ఆశచూపి
మా పులపై మోహపరచి
అందని తీరాల వెంట
అందరినీ నడిపించే ॥కాలమా॥

* *ఈ మాసం పాట ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం (1996)*

## రావనుకున్నాను...

రావనుకున్నాను... వెలుగే లేదనుకున్నాను
కన్నీరై కరగి కరగి చెరగా యీ బ్రతుకుగడిపి
విలపించే వేళలో... ॥రావను॥

ఎదురు చూచి ఎదురు చూచి
ఏకాకిగ వ్యధ భరించి
నిశి కమ్మిన దారులలో
శిశిరకారు వేళనై ॥ఎదురు॥

రసభావనలుడిగి
విసిగివేసారి... నీవిక ॥రావను॥

ఒక కమ్మని స్వరము తాకెను
ఒక వెన్నెల తునక వాలెను
ఒక వేకువ రేక పూచెను
ఒక ఆమని అడుగు మోపెను
నీవనుకున్నాను.. ఆవెలుగే నీదని కన్నాను.

ఎన్నాళ్లకు ఎన్నేళ్లకు
యేరై నే పొంగిపొరలి
వెన్నెలలై చెరగి చెరగి
నీదని విన్నాను... ఆదయాధ్వని నీదనివిన్నాను
॥రావను॥

* *ఈ మాసం పాట ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం (ఏప్రిల్ 1995)*

*సంగీతం : శ్రీ తిరుపతి రామానుజ సూరి*

## పాట సిరులు

ఒక పాట నా పాలి పరచింతనామృతము
ఒక పాట నా పాలి రసయోగ సౌఖ్యము
ఒక పాట నా పాలి లలిత కవితావనము
ఒక పాట నా పాలి ప్రణయ లోక పథము ॥ఒక॥

మనసునొక తీవెగా మలచి పెనవైచి
మారాకు లేయించి బుద్ధిగరిపి నిలిపి
తోవ పొడుగున తోడై జీవమై నిలిచి
వెన్నెలల దొన్నెలలో విహరింప చేసే ॥ఒక॥

ఎదవాకిలిని తెరిచి సుఖడోల లూగించి
పదము పదమున కవిత సారస్వతిని చూపి
మధుమాస కోయిలలా మానసమ్మును మలచి
అవని ఆకాశాల ఆటపట్టుగ చేసె ॥ఒక॥

## ఒక వేణువు...

ఒక వేణువు పలికినది
ఒక మనుసును వూపినది
ఒక ఆమని ఒలికినది
ఒక పున్నమి విరిసినది ॥ఒక॥

కలవోలె కవిత వోలె
నును వెచ్చని భావమేదో
ఎదలోపల ఒదిగి ఒదిగి
పూదోటలు నాటినది ॥ఒక॥

వినిపించని రాగమేదో
ప్రకృతిలో నిండినది
కనుపించని సోయగము
మదిని మెత్త బరచినది ॥ఒక॥

* *'ఈపాట నేర్చుకుందాం' ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం*
*సంగీతం : కుమారి వింజమూరి లక్ష్మి*

## కమ్మనైన స్వరాలు..

కమ్మనైన స్వరాలు... ఇవి అమృతంపుఫలాలు
దివి పంచిన వరాలు.. ఇవి జీవ ధనాలు ॥కమ్మ॥

కోకిలలై ఒకమారు కూసి పోవును
వేణువులై ఒకమారు మ్రోగిపోవును
వెన్నెలలై బయలంతా వెలిగిపోవును
తెమ్మెరలై తనువంతా నిమిరిపోవును. ॥కమ్మ॥

మోడువారి బీడైన మానసానికి
చినుకు రాగములతోనె వూరడించును
చీకటంటి శిశిరవేళ ముంచుకొచ్చినా
పాట పరిమళాలతో చెలిమి నెరపును ॥కమ్మ॥

*ఈ మాసం పాట, ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం (1996)*
*సంగీతం : శ్రీకున్నక్కుడి ఆర్.వైద్యనాథన్*

## వెన్నెలమ్మా వెన్నెల..

వెన్నెలమ్మా వెన్నెల యిది వెండివెలుగుల వెల్లువ
నింగి నించి నేలవరకు పూతపూసిన వెన్నెల
పూలజడలా... వెన్నెల... ॥వెన్నెలమ్మా॥

అడవి దారుల ఇసుకమేటల రాసిరాసిగ వెన్నెల
గాలి వూళల పూలదారుల పరుగులెత్తే వెన్నెల
పచ్చిపాల నురగలా ॥వెన్నెలమ్మా॥

కొండలెక్కి కోనదాటి వాగువొంపున వూయలూగి
పంట చేలన పల్లెగుండెన నిదురపోయే వెన్నెల
చిన్నిపాపల నవ్వులా ॥వెన్నెలమ్మా॥

కలిమి లేముల కష్టసుఖముల కాయబారిన జీవితాల
గుడిసె ముంగిట వంగివాలే వెలుగుముగ్గుల వెన్నెలా
ఆదరించే తల్లిలా ॥వెన్నెలమ్మా॥

పడగలెత్తిన కడలిఘోషకు పొంగిపొరలే ప్రేమభాషకు
చలువ చేతుల నిలువరించి మేనునిమురే వెన్నెల
ఎదిగివచ్చిన బిడ్డలా ॥వెన్నెలమ్మా॥

మూసివున్న తలుపుమాటున మూగబోయిన మానసమును
పాదరసముగ జారివచ్చి పలకరించిన వెన్నెల
పదములిచ్చిన వెన్నెల పరమపావని గంగలా
॥వెన్నెలమ్మా॥

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1666**

* * *